కట్టుదిట్టంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, డీసీపీ

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ కోసం కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి, అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ నిర్వహణపై హైదరాబాద్ నుంచి ఆయన కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల వంటి ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అక్కడ సీసీ కెమెరాలు (లేదా) నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ వివరాలను ప్రకటించాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 1,002 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.

విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : విద్యుత్ వినియోగదారులకు 24/7 అందుబాటులో ఉండి మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుగా ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా 1912 టోల్ ఫ్రీనంబర్‌కు సంప్రదించాలని జనగామ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ టీ వేణుమాధవ్ కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి , బ్రేక్ డౌన్స్, ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలు, వైర్లు, విద్యుత్ బిల్లుల సమస్యల్లో పేరు మార్పు, బిల్లులో తేడాలు, హెచ్చుతగ్గులు, విద్యుత్ మీటర్లలో సమస్యలు, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు వంటి అన్ని రకాల విద్యుత్ సేవలు, సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించి సేవలు పొందాలని కోరారు.

లడ్డు ప్రసాదంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

లడ్డు ప్రసాదాన్ని తనిఖీ చేస్తున్న కృష్ణమూర్తి

పాలకుర్తి, ఫిబ్రవరి 21: మహా శివరాత్రి జాతరను పురస్కరించుకుని పుణ్యక్షేత్రమైన సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లడ్డు ప్రసాదం తయారీలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(రెవెన్యూ)ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన ఆలయంలో లడ్డు ప్రసాదం తయారీని ఇన్‌చార్జి భాగం లక్ష్మీప్రసన్నతో కలిసి పరిశీలించారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని అందిస్తామన్నారు. జాతరలో హోటళ్లను తనిఖీ చేస్తామన్నారు. ఆయన వెంట ఈవో ఎస్ మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ముంజాల రాములు ఉన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ కోరారు. ఈ విషయమై న్యూఢిల్లీలో శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందించారు. స్పందించిన బండి సంజయ్ కేంద్ర ఆర్థిక శాఖకు లేఖ రాయడం అభినందనీయమని పరశురామ్ అన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో జాతీయ సలహాదారు ఆళ్ల రామకృష్ణ, నాయకులు బైర పాక బెంజిమెన్, గట్టగల్ల సంజీవ, కడారి శీను, పిడుగు ఆశీర్వాదం ఉన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

జఫర్‌గడ్, ఫిబ్రవరి 21 : మండలంలోని తిడుగు ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. శుక్రవారం ఆకేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశామన్నారు. ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I OOKANTI SAMBA REDDY (New Name) H.No. 1-120, Tirumalagiri (V), Regonda (M), Jayashankar Bhupalpally Dist. T.G., Have changed my name from OOKANTI SAMBAIAH to OOKANTI SAMBA REDDY S/o OOKANTI MUKUNDA REDDY.
NTW-000

CHANGE OF NAME

I, SAMPATH KUMAR (Old Name) H.NO.5-9-88 to 91, Lahari Legend Apartment, Kishanpura, Hanumakonda-Dist-500001, T.S. have changed my name from SAMPATH KUMAR to THALLA SAMPATH KUMAR(New Name) S/o. TALLA VARDARAJULU for all purposes.
NTW-5528

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, VARSHINI (Old Name) H.NO.5-9-88 to 91, Lahari Legend Apartment, Kishanpura, Hanumakonda Dist-506001, T.S have Changed my name from VARSHINI to THALLA VARSHINI DHANALAXMI (New Name) W/o. THALLA SAMPATH KUMAR for all purposes.
NTW-5528

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భక్తుల కోర్కెలు తీర్చే సిద్ధేశ్వరుడు

- ఈ నెల 24 నుంచి 27 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు
- మహాశివరాత్రి వేడుకులకు ముస్తాబైన కొడవటూరు

కొడవటూరులోని సిద్ధేశ్వరాలయం

ఆలయంలో శివలింగం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వయంభూ సిద్ధేశ్వరుడు కొలువుదీరిన కొడవటూరులోని సిద్ధేశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 24 నుంచి 27వ తేదీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. శివపార్వతుల కల్యాణం, అగ్నిగుండాల ప్రవేశం వంటి ప్రధాన ఘట్టాలతో ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాలకు వరంగల్ ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే గాక ఆలేరు, యాదగిరిగుట్ట, సిద్దిపేట, హైదరాబాద్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు.

మహిమాన్వితుడు.. స్వయంభూ సిద్ధేశ్వరుడు

కొండ సొరికెల్లో కొలువుదీరిన స్వయంభూ సిద్ధేశ్వరుడు మహిమాన్వితుడని భక్తులు కొలుస్తుంటారు. సుమారు మూడు దశాబ్దాల నుంచి ఏడాదికోసారి చింతాకు పరిమాణంలో శివలింగం పెరుగుతుందని భక్తులు చెబుతుంటారు. 98 ఏళ్ల క్రితం దాని చుట్టు కొలత 21.50 ఇంచులు ఉండగా ప్రస్తుతం 27.50 ఇంచులు, పొడవు 11.50 ఇంచులకు పెరిగినట్లు ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ తెలిపారు. కొడవటూరు గుట్ట నుంచి కొన్నె, సిద్దెంకి గుట్టకు సొరంగమార్గం ఉంది.

24 నుంచి బ్రహ్మోత్సవాలు..

ఈ నెల 24న సోమవారం ఉదయం 9 గంటలకు గంగపూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 25న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం, బిల్వార్చన. రుద్రహోమం జరుగుతాయి. 26న మహాశివరాత్రి వేడుకలు. అదే రోజు రాత్రి 12 గంటలకు లింగోద్భవకాల పూజ, అగ్నిగుండ ప్రజ్వలన, భద్రకాళి పూజలుంటాయి. 27న గురువారం ఉదయం 5 గంటలకు అగ్రిగుండ ప్రవేశం, ఉదయం 8 గంటలకు గెల్పు ఆశీర్వాదం ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓంనమశివాయలు తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి అందరూ సహకారం అందించాలని వారు కోరారు.

ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ సహాయ కమిషనర్

కొడవటూరు శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ భాస్కర్ రావు సందర్శించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఆయన పర్యవేక్షించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, ఆలయ ధర్మకర్త నిమ్మ కరుణాకర్ రెడ్డి, దేవస్థాన సిబ్బంది గంగం భానుప్రకాశ్‌రెడ్డి, నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

కోమల్లలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

రఘునాథపల్లి ఫిబ్రవరి 21: స్వచ్ఛమైన మన మాతృభాషను అందరూ ఐక్యంగా నిలిచి పరిరక్షించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుకడు జాన్‌సుందర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు జరిగాయి. హెచ్ఎం మాట్లాడుతూ బహుభాషా తనాన్ని, భాష సాంస్కృతికి భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పెంచుకునేందుకు మాతృభాష దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, సంతోష్‌రెడ్డి పుష్ప, సురేశ్, దేవేందర్‌రెడ్డిపాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ వాణి ఉన్నత పాఠశాలలో మాతృ బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరుని పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు యాదగిరి, జ్యోతి, రామచంద్రం, జీవనకుమారి, విజయలక్ష్మి. లక్ష్మీనర్సమ్మ, నిర్మల పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కవులు గిడుగు వెంకట రామమూర్తి, కాళోజీ నారాయణరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి కృష్ణ, ప్రిన్సి పాల్ స్వప్న పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండలంలోని సోలిపురం ప్రాథమిక పాఠశాలలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం నీర్మాల రాములు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుళ్లపల్లి పద్మజ, బొనగాని సారంగపాణి, భృంగి కార్తీక్ పాల్గొన్నారు.

ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్, జనగామ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 23న నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జనగామ జిల్లా పరిధిలో మొత్తం తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో 5వ తరగతిలో 864 మంది విద్యార్థులు, నాలుగు పరీక్షా కేంద్రాల్లో 6వ తరగతిలో 282, 7వ తరగతిలో 275, 8వ తరగతిలో 244, 9వ తరగతిలో 186 మంది సహా జిల్లా వ్యాప్తంగా మొత్తం 1851 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాస్తున్నారని ఆయన వెల్లడించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందుగానే చూసుకోవాలని తెలిపారు.

ప్రశ్నించే గొంతుకను ఎమ్మెల్సీగా గెలిపించాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 21: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు తాడూరు సుధాకర్ అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఓటేయాలని ఉపాధ్యాయులకు కోరారు. ఉపాధ్యా ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి గతంలో తనకు కేటాయించిన నియోజకవర్గ నిధులను ఉమ్మడి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని అన్నారు. నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సమావేశంలో పాల్గొన్న నిపుణులు, అధ్యాపకులు

జనగామ రూరల్, ఫిబ్రవరి 21 : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని రీడమ్ ఇండస్ట్రీ సీఈవో అరుణ్‌కుమార్ అన్నారు. యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొసెస్ ఆఫ్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ రెడినెస్ లెవల్, కమర్షియలైజేషన్ ఆఫ్ ల్యాబ్ టెక్నాలజీస్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అనే అంశంపై శుక్రవారం నిపుణులతో చర్చాగోష్ఠి నిర్వహించారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను ఆవిష్కరించేలా ఆలోచించాలన్నారు. తమ సంస్థ ద్వారా బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్‌ను తయారు చేస్తున్నామని తెలిపారు. తద్వారా ఎకో ఫ్రెండ్లీ పర్యావరణానికి సహాయ పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెల ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందెల విజయ్‌కుమార్, కళాశాల డైరెక్టర్ విజయ్ పాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఐటీసీ సెల్ కోఆర్డినేటర్ యాకూబ్, అధ్యాపకులు వీరు, రఘుపతి పాల్గొన్నారు.

యాసంగి పంటలకు సాగునీరందించాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 21: యాసంగి పంటలకు సాగు నీరందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం రెండో మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మేకలగట్టు, ఖిలాషాపురం పటేల్ చెరువులో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపారు. బోరుబావుల నుంచి నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి గోదావరి జలాలను దేవాదుల రిజర్వాయర్లలో నింపి కాల్వల ద్వారా చెరువులకు విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం చెరువులు ఎండిపోవడంతో సాగునీరు లేక పొలాలు బీటలుగా మారాయని వారు వివరించారు. నీటిని విడుల చేయకుంటే ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఇటుకాల హనుమాజీ, అధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య, కార్యదర్శిగా సాధన అశోక్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేశ్ పాల్గొన్నారు.

రక్తదానం కూడా సామాజిక సేవే

లింగాలఘనపురం, ఫిబ్రవరి 21 : రక్తదానం చేయడం కూడా సామాజిక సేవనే అని జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ (నరసింహులు) అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు సకాలంలో రక్తం అందిస్తేనే ప్రాణాలు దక్కుతాయన్నారు. పలు ప్రమాదాల్లో బాధితులకు రక్తం లభించక మృతి చెందుతున్న ఉదంతాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం మోహన్, ఏలె నరసింహమూర్తి, దూసరి గణపతి, గవ్వల మల్లేశం, తాటిపాముల రమేశ్, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా దేవి తిరుపతిరెడ్డి

చిల్పూరు,ఫిబ్రవరి 21 : మండలంలోని వెంకట్రాదిపేటకు చెందిన దేవి తిరుపతిరెడ్డిని భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని రాష్ట్ర నాయకుల నుంచి అందించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కేబుల్ చోరీ దుండగులపై చర్యలు తీసుకోవాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 21: వ్యవసాయ పంపుసెట్లకు చెందిన కేబుల్‌ను తరచూ చోరీ చేస్తున్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు అధికారులను కోరారు. మండలంలోని కోమల్లలో సుమారు 20 మంది రైతుల బోరుబావులకు సంబంధించిన కేబుల్‌ను గుర్తు తెలియని దుండగులు దొంగించారు. దీంతో బాధితులు శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రతి సంవత్సరం బోరు మోటర్ కేబుల్ వైర్‌ను గుర్తు తెలియని దుండగులు కట్ చేసి తీసుకెళ్తుండడంతో రైతులకు ఆర్థికంగా భారం పడుతున్నదన్నారు. కొత్తగా కేబుల్ కొనుగోలు చేస్తే ఒక్కో రైతుకు అదనంగా రూ.1500 ఖర్చవుతుందన్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో, వరంగల్-హైదరాబాద్ హైవేకు సమీపంలోనే వ్యవసాయ పంపుసెట్ల కేబుల్ చోరీకి గురవుతున్నా పోలీసులు స్పందించడం లేదని పలువురు ఆరోపించారు. రాత్రివేళలో పోలీసులు గస్తీ నిర్వహించి దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అధికారులను అదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ విధులపై నోడల్ అధికారులు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లతో శుక్రవారం కలెక్టరేట్‌లో ముందస్తు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ ఎన్నికల నియమావళికి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అనుగుణంగా ఎన్నికల విధులను పకడ్బందీగా, పారదర్శకంగా ప్రతి అధికారి నిబద్ధతతో పనిచేయాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని ఓట్ల లెక్కింపు వరకు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలన్నారు. నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని అనుసరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, వ్యవహరించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఎన్నికలకు ఒకరోజు ముందే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేయాలని, ఓటర్లు తమ వెంట ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు వెంట తెచ్చుకున్న గుర్తింపు కార్డులోని చివరి నాలుగు అంకెలను సంబంధిత ఫార్మ్ లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపిక (హ్యాండ్ బుక్)ను చదువుకొని, సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని పేర్కొన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 2,543 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్టేజ్-1 ఆర్‌వోలు 75 మంది, ఏఆర్‌వోలు 75 మంది, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్‌వోలు 13 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్‌వోలు 55, ఏఆర్‌వోలు 55గా ఎంపీడీవోలు, ఎంపీవోలు శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో మాధురీ షా, డిప్యూటీ సీఈవో సరిత, డీపీవో స్వరూప, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం


వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఫిబ్రవరి 21: మండల కేంద్రానికి చెందిన మర్రి ఇంద్ర సేనారెడ్డి-అరుంధతి దంపతుల కుమారుడు మర్రి సందీప్‌రెడ్డి వివాహం దివ్యతో శుక్రవారం జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, గోలి ఉప్పల్ రెడ్డి, బూత్కూరు అశోక్‌రెడ్డి, కారుపోతుల సందీప్, మర్రి పట్టాభిరాంరెడ్డి, పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, మర్రి నర్సింహారెడ్డి, అమిత్, లేగ రవీందర్‌రెడ్డి